## బాలుడి అప్పగింత

ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్, మే 16 : సికింద్రాబాద్ నుంచి తప్పిపోయి దక్షిణ్ ఎక్స్‌ప్రెస్ రైలులో వచ్చి, కాగజ్‌నగర్ స్టేషన్‌లో రైల్వే పోలీసులకు దొరికిన గుర్తుతెలియని బాలుడి(14)ని ఈ నెల 9వ తేదీన జిల్లా బాల రక్షక్ భవన్ సిబ్బందికి అప్పగించారు. అధికారులు బాలుడికి కౌన్సిలింగ్ నిర్వహించి, చిరునామా తెలుసుకున్నారు. సొంత గ్రామమైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, పలనాడు జిల్లాగా గుర్తించి, శుక్రవారం జిల్లా కేంద్రంలోని బాల రక్షక్ భవన్‌లో బాలుడిని తన తల్లికి అప్పగించారు. అనంతరం బాల రక్షక్ వాహనంలో కాగజ్‌నగర్ రైల్వే స్టేషన్ తీసుకెళ్లి, రైలు ఎక్కించారు. ఈ కార్యక్రమంలో డీసీపీవో బూర్ల మహేశ్, సిబ్బంది శ్రావణ్ కుమార్, బాల ప్రవీణ్ కుమార్,ఝౌన్సి రాణీ, డీ ప్రవీణ్ కుమార్ ఉన్నారు.


**బహిరంగ ప్రకటన**

ఇందుమూలముగా సాధారణ ప్రజానీకానికి, బ్యాంకులు మరియు ఫైనాన్షియల్ సంస్థలకి తెలియపరుచునది ఏమనగా! శ్రీమతి సల్మా బేగం, W/o. సయ్యద్ సయీం, నివాసం ఇంటి నెం. 2-1-338, సంగం బస్తీ, సుభాష్ కాలనీ, కాగజ్‌నగర్ నివాసి. ఈ క్రింది షెడ్యూలు ఆస్థికి యజమానిగా ఉండి రుణం నిమిత్తం ఇండస్ ఇండ్ బ్యాంక్, మంచిర్యాల శాఖను సంప్రదించియున్నారు. ఇట్టి ఆస్తి సల్మా బేగం గారు విక్రయ దస్తావేజు నంబర్ 2229/2015, తేది. 28-07-2015 ద్వారా గుండు తిరుపతి గౌడ్ గార్ల నుండి కొనుగోలు చేసియున్నారు. ఇట్టి ఆస్థికి మున్సిపాలిటి కాగజ్‌నగర్లో సల్మా బేగం యజమానిగా ఉన్నారు.

**షెడ్యూల్ ఆస్తి వివరాలు**

చదను చేయబడిన ఇంటి నెంబర్ 2-1-338, ఇంటి స్థల విస్తీర్ణం 106.66 చదరపు గజాలు లేక 89.18 చదరపు మీటర్లు, సర్వే నం. 65 గ్రామము కాగజ్‌నగర్, కాగజ్‌నగర్ మున్సిపాలిటీ, మండలం కాగజ్‌నగర్, జిల్లా కొమురంభీమ్ ఆసిఫాబాద్.

**హద్దులు**

తూర్పు: రోడ్ పడమర: జూపాక మదన్ గారి ఇల్లు
ఉత్తరం: రోడ్ దక్షిణం: జూపాక నారాయణ గారి ఇల్లు

కావున పై షెడ్యూల్ ఆస్తి తాకట్టుపై ఏ వ్యక్తికైనా, ఏ సంస్థకైనా అభ్యంతరాలు, అక్షేపణలు ఉన్న యెడల అట్టి అభ్యంతరాలను సరైన సాక్షాధారాలతో ఈ దిగువ అడ్రస్ నందు 7 రోజుల గడువులోగా తెలియపరచగలరు. లేనియెడల పై ఆస్థిపై ఇండస్ ఇండ్ బ్యాంక్, మంచిర్యాల శాఖ రుణం విషయంలో తదుపరి ప్రక్రియతో ముందుకు కొనసాగుదురు.

తేది. 15-05-2025 మంచిర్యాల

Sd/- **VODNALA SATYANARAYANA**
**PUDARI SRIKAR,** Advocates
H.No. 4-23, Opp:Laxmi Theatre, Mancherial
Cell No. 9849652083.



**PUBLIC NOTICE**

I, issue the Public Notice on behalf of SHRIRAM FINANCE LTD Godavarikhani Branch as under:

Sri Mohammed Javeed Pasha S/o Mohammad Ankus R/o Ramnagar area of Mancherial town & District needs loan by mortgaging the below mentioned property and the Finance Company also accepted for the same after verifying all the relevant documents with regard to the above said property.

**SCHEDULE OF THE PROPERTY**

All that the part and parcel of open land to an extent of 272.00 Square yards of Plot No. 7 in Sy.No. 142/2 situated at Rajeevnagar locality of Garmilla shivar of Mancherial town & District bounded as under:

East : plot No. 6
West : Plots sold by Ponnamaneni Hanumantha Rao
North : 16 & 25 Feet wide Road
South : Plots sold by Ponnamaneni Hanumantha Rao

It is hereby informed that if any one has any objection with respect to the above property, please contact within 7 days from the date of notice with proper evidence, in default, SHRIRAM FINANCE LTD, Godavarikhani Branch will release the loan amount treating that there is no objection from anybody and no objection will be entertained thereafter.

Sd/- **Pettem Srinivas,** Advocate
Godavarikhani. Mobile No. 98494 28033



నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★ త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-336370-AII

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677


# దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు

- మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్
- లక్షెట్టిపేట, దండేపల్లిలో పర్యటన

లక్షెట్టిపేట, మే 16 : భూ భారతి నూతన ఆర్‌వోఆర్ చట్టంలో దరఖాస్తులను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోనున్నట్లు మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. లక్షెట్టిపేట తహసీల్ కార్యాలయంలో శుక్రవారం భూ భారతి, నూతన ఆహార భద్రత కార్డుల ప్రక్రియను తహసీల్దార్ దిలీప్ కుమార్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆదేశాల మేరకు జూన్ 2వ తేదీ నుంచి నిర్వహించే రెవెన్యూ సదస్సులకు సంబంధించి రిజిస్టర్లు, రికార్డులు, పూర్తిస్థాయి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. నూతన చట్టంలో రికార్డుల్లో తప్పుల సవరణకు అవకాశం కల్పించినట్లు తెలిపారు. రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ చేసేందుకు ముందు భూముల వివరాలు పూర్తి స్థాయిలో సర్వే చేసి, మ్యాప్ తయారు చేయడం జరుగుతుందన్నారు. అర్హత గల నిరుపేదలకు ఆహార భద్రత కార్డులు అందించేందుకు చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. అనంతరం మండలంలోని జెండా వెంకటాపూర్, బలరావుపేట గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. ఈ క్రమంలో రైతుల వద్ద నుంచి కొనుగోలు చేసిన ధాన్యాన్ని కేటాయించిన ప్రకారంగా రైస్ మిల్లులకు తరలించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



దండేపల్లి : కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ కుమార్ దీపక్

### దండేపల్లి తహసీల్ కార్యాలయం పరిశీలన..

దండేపల్లి, మే 16 : దండేపల్లి తహసీల్ కార్యాలయాన్ని కలెక్టర్ కుమార్ దీపక్ పరిశీలించారు. భూ భారతి ఆర్వోఆర్ నూతన చట్టం, అలాగే నూతన ఆహార భద్రతా కార్డుల ప్రక్రియ గురించి తహసీల్దార్ సంధ్యా రాణిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి కార్యక్రమం ద్వారా భూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. జూన్ 2వ తేదీ నుంచి నిర్వహించనున్న రెవెన్యూ సదస్సులకు సిద్ధంగా ఉండాలని సూచించారు. అనంతరం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన సందర్శించారు. నిబంధనల ప్రకారం రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేయాలని సూచించారు. కొనుగోలు కేంద్రంలో ధాన్యం విక్రయించిన రైతులకు తప్పనిసరిగా రసీదు అందచేయాలని అధికారులకు సూచించారు.

## బాల్య వివాహం అడ్డగింత

ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్, మే 16 : బాల్య వివాహాలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని డీసీపీవో బూర్ల మహేశ్ తెలిపారు. ఆసిఫాబాద్ మండలం రహపల్లి గ్రామంలో జరుగుతున్న బాల్య వివాహాన్ని శుక్రవారం వారు అడ్డుకున్నారు. పక్కా సమాచారం మేరకు గ్రామానికి వెళ్లి, బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలపై కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించామని ఆయన తెలిపారు. ఎక్కడైనా బాల్య వివాహాలు జరిగితే టోల్ ఫ్రీ నంబర్ 1098, 112 నంబర్లకు సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సోషల్ వర్కర్ డీ ప్రవీణ్ కుమార్, చైల్డ్ హెల్ప్ లైన్ కో ఆర్డినేటర్ బాల ప్రవీణ్ కుమార్, కౌన్సలర్ చంద్రశేఖర్ తదితరులు ఉన్నారు.

## యువకుడికి జరిమానా

మందమర్రి, మే 16 : బైండోవర్ నిబంధనలు తిక్రమించిన యువకుడికి రూ.2 లక్షల జరిమానా విధించినట్లు మందమర్రి ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు. మందమర్రి పట్టణంలోని రామన్ కాలనీకి చెందిన నేరస్తుడు ధనుకుంట్ల మునియప్పను సత్ప్రవర్తనతో ఉండాలని గతంలో తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేసినట్లు తెలిపారు. అయినా బైండోవర్ నిబంధనలు అతిక్రమించి మళ్లీ నేరాలకు పాల్పడడంతో శుక్రవారం అదుపులోకి తీసుకొని తహసీలాదర్ ఎదుట హాజరు పర్చినట్లు తెలిపారు. తహసీల్దార్ జారీ చేసిన నోటీసు ప్రకారం ఆ యువకుడు వారం రోజుల్లోగా రూ.2లక్షల జరిమానా చెల్లించాలని, లేకపోతే ఆరు నెలల జైలు శిక్ష విధించడం జరుగుతుందని పేర్కొన్నారు.

## ప్రేమపేరుతో మోసగించిన యువకుడి అరెస్ట్

జైపూర్, మే 16 : ప్రేమ పేరుతో యువతిని మోసం చేసిన హైదరాబాద్‌లోని మెహదీపట్నంకు చెందిన అకాశ్‌గుప్తాను అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ శ్రీధర్ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం పోలీస్‌స్టేషన్‌లో వివరాలు వెల్లడించారు. ఆయన తెలిసిన వివరాల ప్రకారం.. కాన్కూర్ గ్రామానికి చెందిన ఓ యువతితో ఆకాశ్‌గుప్తా ఇన్‌స్టాగ్రామ్‌లో పరిచయమయ్యా డు. ప్రేమపేరుతో వెంటపడ్డాడు. పెళ్లి చేసుకుంటానని హైదరాబాద్ రావాలని కోరాడు. యువకుడి మాటలు నమ్మిన యువ తి తనపై ఉన్న బంగారం తాకట్టు పెట్టి, రూ.17,500తో హైదరాబాద్ వెళ్లింది. అక్కడ యువతి వద్ద డబ్బు కాజేశాడు. ఇం ట్లో కుటుంబ సభ్యులు ఒప్పుకోవడంలేదని, తాను పెళ్లిచేసుకోబోనని తిప్పి పంపాడు. మోసపోయానని గ్రహించిన యువతి ఫిర్యాదుతో కేసు నమోదుచేసుకున్న పోలీసులు ఆకాశ్‌గుప్తాను అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ తెలిపారు. అదనపు ఎస్ఐ రామలక్ష్మి, హెడ్ కానిస్టేబుల్ మల్లయ్య పాల్గొన్నారు.

## పోక్సో కేసులో ఒకరికి పదేళ్ల జైలు

ఆసిఫాబాద్ టౌన్, మే 16 : పోక్సో కేసులో నిందితుడికి పదేళ్ల జైలు శిక్షతో పాటు, రూ.30 వేల జరమానా విధిస్తూ కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా జడ్జి ఎంవీ రమేశ్ శుక్రవారం తీర్పునిచ్చినట్లు పట్టణ సీఐ రవీందర్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. 2020లో గంటలగూడ గ్రామానికి చెందిన ఓ బాలిక బహిర్భూమికి వెళ్లి, ఇంటికి రాకపోవడంతో బంధువుల ఇండ్లలో వెతికారు. ఎంతకీ ఆచూకీ లభ్యం కాకపోవడంతో అదే రోజు నుంచి ఆసిఫాబాద్ మండలం దడ్పాపూర్ గ్రామానికి చెందిన సిడాం రాజు కూడా కనిపించలేదు. కూతురు కనపడకపోవడంతో రాజుపై అనుమానం ఉన్నదని తండ్రి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. శుక్రవారం పీపీ జగన్మోహన్ రావు సాక్షులను ప్రవేశ పెట్టగా, నేరం రుజువు కావడంతో నిందితుడికి శిక్ష విధించారని సీఐ వెల్లడించారు.

## పత్తి విత్తనాల పట్టివేత

నెన్నెల, మే 16 : నెన్నెల మండలం నందులపల్లి గ్రామశివారులో 40 కిలోల పత్తి విత్తనాలు పట్టుకున్నట్లు ఏవో సృజన తెలిపారు. స్థానిక ఎస్‌హెచ్‌వోతో కలసి నందులపల్లికి చెందిన తోట వెంకటేశ్ మందమర్రికి చెందిన పిండి సురేశ్ వద్ద కొనుగోలు చేసినట్లు విచారణలో తేలిందన్నారు. ముందస్తు సమాచారంతో పోలీసుల సహకారంతో లూస్ పత్తి విత్తనాలను పట్టుకున్నట్లు ఏవో వివరించారు.

## ఇసుక రీచ్ వద్ద ట్రాక్టర్ల తనిఖీ

హాజీపూర్, మే 16 : ముల్కల్ల ఇసుక రీచ్ వద్ద హాజీపూర్ ఎస్ఐ స్వరూప్ రాజ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఇసుక ట్రాక్టర్లను తనిఖీ చేశారు. అన్ని ధ్రువ పత్రాలను పరిశీలించారు. పత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్ లేని డ్రైవర్లను గుర్తించి, ట్రాక్టర్లను సీజ్ చేసి హాజీపూర్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. యజమానులు తమ ట్రాక్టర్లకు సరైన ధ్రువపత్రాలు కలిగి ఉండాలని ఎస్ఐ సూచించారు. ఈ కార్యక్రమంలో హాజీపూర్ పోలీసులతో పాటు, ట్రాక్టర్ యజమానులు, డ్రైవర్లు పాల్గొన్నారు.

## రహదారిపై గుంతలను పూడ్చాలి

ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్, మే 16 : ఆసిఫాబాద్ నుంచి ఆదిలాబాద్ ఎక్స్ రోడ్డు వరకు వెళ్లే ప్రధాన రహదారి మొత్తం గుంతల మాయమైందని, వెంటనే పూడ్చాలని డీవైఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం గుంతలను పరిశీలించి, నిరసన వ్యక్తం చేశారు. వారు మాట్లాడుతూ.. గుంతల వల్ల ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని, అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. అధికారులు స్పందించి, వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. లేకపోతే కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తామని స్పష్టం చేశారు. సంఘం జిల్లా అధ్యక్షుడు టీకానంద్, కార్యదర్శి గొడిసెల కార్తిక్, ఉపాధ్యక్షురాలు శ్రావణి, నిఖిల్ తదితరులు ఉన్నారు.

## వెంచర్ దారికి అడ్డుగా ఉందని చెట్టు నరికివేత



మొదలు వరకు నరికివేసిన చెట్టు

హాజీపూర్, మే 16 : హాజీపూర్ ముత్యంపేట గ్రామాల మధ్య జాతీయ రహదారి పక్కన అనుమతులు లేకుండా ఏర్పాటు చేసిన ఓ వెంచర్ యజమాని వెంచర్‌లోనికి వెళ్లే దారికి అడ్డుగా ఉన్నదని చెట్టును నరికి వేయించాడు. రాత్రికి రాత్రే చెట్టును మొదలు వరకు నరికివేయడంతో పర్యావరణ ప్రేమికులు మండిపడుతున్నారు. ఇదే జాతీయ రహదారిపై నుంచి ఫారెస్ట్ అధికారులు సైతం తిరుగుతుంటారు. కానీ, చెట్టు నరికివేత వారికి కనిపించడం లేదా..? అని పలువరు అంటున్నారు.

## రైతులకు పోడు హక్కు పత్రాలివ్వాలి

కోటపల్లి, మే 16 : పోడు భూములు సాగు చేస్తున్న ప్రతి రైతులకు హక్కు పత్రాలు ఇవ్వాలని సీపీఎం జిల్లా కార్యదర్శి సంకె రవి డిమాండ్ చేశారు. లింగన్నపేట, రొయ్యలపల్లి గ్రామాల్లో రైతులతోసమావేశం ఏర్పాటు చేశారు. 2006 అటవీ హక్కుల చట్టం వచ్చి 19 ఏళ్లు గడుస్తున్నా పోడుసాగులో ఉన్న రైతులకు హక్కు పత్రాలు ఇవ్వలేదన్నారు. పోడు భూములు సాగు చేయవద్దని గ్రామాల్లో అటవీ అధికారులు రైతులను బెదిరిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి ఎర్మ పున్నం, జిల్లా ఉపాధ్యక్షురాలు సిడాం సమ్మక్క తదితరులు పాల్గొన్నారు.

# అర్హులకే ఇండ్లు కేటాయించాలి



మందమర్రి తహసీల్దార్‌కు వినతి పత్రం అందచేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

రామకృష్ణాపూర్, మే 16 : క్యాతనపల్లి మున్సిపాలిటీలో గత ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్రూం ఇండ్ల పంపిణీ కోసం లబ్ధిదారుల ఎంపిక జాబితా పునఃపరిశీలించి, అర్హులకు కేటాయించాలని బీఆర్ఎస్ క్యాతనపల్లి మున్సిపాలిటీ అధ్యక్షుడు కంభగోని సుదర్శన్‌గౌడ్, సీనియర్ నాయకుడు రామిడి కుమార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం మందమర్రి తహసీల్దార్ సతీశ్‌కు వినతి పత్రం అందచేశారు. వారు మాట్లాడుతూ.. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వ హయాంలో నిర్మించిన 286 డబుల్ బెడ్రూం ఇండ్లను నిర్మించి, పేదలకు పంపిణీ చేయాలని సంకల్పించిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పంపిణీ చేసేందుకు సిద్ధం చేసిన జాబితా అవకతవకలతో కూడిందని ఆరోపించారు. మీ సేవల ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వం ప్రకటన చేయగా, అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో కలెక్టర్, ఆర్డీవో, తహసీల్దార్ పర్యవేక్షణలోనే గుర్తించిన అర్హుల పేర్లు.. కాంగ్రెసు ప్రభుత్వ హయాంలో ఎంపిక చేసిన జాబితాలో లేకపోవడమేమిటని ప్రశ్నించారు. ఈ విషయాలపై తగు విచారణ జరిపి, జాబితా పునఃపరిశీలించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు పోగుల మల్లయ్య, రేవెల్లి ఓదెలు, గడ్డం రాజు, నాయకులు వేముల వెంకటేశం,రామిడి లక్ష్మీకాంత్, చంద్రకిరణ్, చంద్రమౌళి, సతీశ్, రవీందర్, మణి, శివ పాల్గొన్నారు.

# వంద శాతం అక్షరాస్యత సాధించాలి



మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ మోతీలాల్

కాసిపేట, మే 16 : కాసిపేట మండలంలోని అన్ని గ్రామాల్లో 100 రోజుల గడువులోగా వంద శాతం అక్షరాస్యత సాధించాలని మంచిర్యాల అదనపు కలెక్టర్ మోతీలాల్ అన్నారు. లంబాడీతండా గ్రామంలోని 'వంద రోజుల్లో వంద శాతం అక్షరాస్యత' కేంద్రాన్ని శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా అక్షరాస్యతా కేంద్రాల్లో చదువుకుంటున్న నూతన అక్షరాస్యలు, వారు చదువుకుంటున్న తీరును పరిశీలించారు. వారితో మాట్లాడారు. కలెక్టర్ ప్రత్యేక కార్యక్రమాన్ని తీసుకోవడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో జిల్లా వయోజన విద్యాధికారి ఏ పురుషోత్తం నాయక్, జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఈడీ దుర్గాప్రసాద్, ఎంపీడీవో సత్యనారాయణ సింగ్, ఎంపీవో వెంకటేశ్వర్లు, ఎల్డీఎం తిరుపతి, డీఆర్పీలు బండ శాంకరి, సుమన్ అశోక్ రావు, వలంటీర్లు, మహిళలు పాల్గొన్నారు.

# 5స్టార్ రేటింగ్ అభినందనీయం

శ్రీరాంపూర్, మే 16 : శ్రీరాంపూర్ ఏరియా ఆర్కే న్యూటెక్ గని 5 స్టార్ రేటింగ్ సాధించడం అభినందనీయమని జీఎం ఎం శ్రీనివాస్ పేర్కొన్నారు. గనిపై ఏర్పాటు చేసిన కార్మికుల అభినందన సభలో శుక్రవారం జీఎం పాల్గొని మాట్లాడారు. గని అధికారులు, సూపర్‌వైజర్లు, ఉద్యోగుల కృషి ఫలితంగానే గనికి జాతీయస్థాయిలో గుర్తింపు వచ్చిందన్నారు. దేశంలో 144 భూగర్భ గనుల్లో 5 స్టా రేటింగ్‌లో శ్రీరాంపూర్ ఆర్కే న్యూటెక్ 3వ స్థానంలో నిలువడం గొప్పవిషయమని పేర్కొన్నారు. భూగర్భ గనుల్లో ఉత్తమ ఓఎంఎస్(ఉత్పాదకత) సాధిస్తున్న ఆర్కే న్యూటెక్ ముందు వరుసలో నిలువడం అభినందనీయమన్నారు. ఉద్యోగులు ఇదే స్ఫూర్తిని కనబరుస్తూ రక్షణతో కూడిన ఉత్పత్తి సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి బాజీసైదా, ఏజెంట్ రాజేంద్, గని డీవైజీఎం ఈ స్వామిరాజు, ఈఈ రవిచరణ్, సేఫ్టీ ఆఫీసర్ కొట్టె రమేశ్, సీనియర్ పీవో పాల్ సృజన్, పిట్ కార్యదర్శి ఆకుల లక్ష్మణ్, ఈఈ కృష్ణ, అధికారులు సాత్విక్, శంకరయ్య పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రతతోనే డెంగీ దూరం




నస్పూర్‌లో ర్యాలీని ప్రారంభిస్తున్న డిప్యూటీ డీఎంహెచ్‌వో అనిత, అధికారులు

సీసీసీ నస్పూర్, మే 16 : పరిసరాల పరిశుభ్రతతోనే డెంగీని దూరం చేయవచ్చని మంచిర్యాల జిల్లా డిప్యూటీ డీఎంహెచ్‌వో అధికారులు డాక్టర్ అనిత, డాక్టర్ సుధాకర్ నాయక్ తెలిపారు. జాతీయ డెంగీ దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం నస్పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశ కార్యకర్తలతో ర్యాలీ తీశారు. ఈ ర్యాలీని వారు ప్రారంభించి మాట్లాడుతూ.. జిల్లాలో డెంగీ నివారణకు అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. అన్ని పీహెచ్‌సీలు, ఆయుష్మాన్‌భవ ఆరోగ్య కేంద్రాల వరకు డెంగీ కిట్లను అందుబాటులో ఉంచినట్లు చెప్పారు. ప్రైవేట్ ఆసుపత్రుల వైద్యులు రోగుల కుటుంబాలను భయాందోళనకు గురిచేయవద్దని ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. దోమలు వృద్ధి చెందకుండా ప్రజలు తమ పరిసర ప్రాంతాలను నిత్యం పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని సూచించారు. వైద్యులు అనిల్‌కుమార్, శివ ప్రతాప్, వెంకటేశ్వర్, సునీత, రమ్య, అమన్, యూనిట్ అధికారి నాందేవ్, జగదీష్, హెల్త్ ఎడ్యూకేటర్ అల్లాడి శ్రీనివాస్, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ పాఠశాలల్లో సకల సౌకర్యాలు

కౌటాల, మే 16 : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు సకల సౌకర్యాలు కల్పిస్తున్నట్లు ఎంఈవో గావుడే హన్మంతు అన్నారు. మండలంలోని ముత్తంపేట పాఠశాలలో శుక్రవారం పేరెంట్స్ మీటింగ్ ఏర్పాటు చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని, విద్యార్థులను పంపాలని తల్లితండ్రులకు తెలియచేసారు. ప్రతి శుక్రవారం మండల వ్యాప్తంగా పేరెంట్స్ మీటింగ్ ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు.

## 'ఎల్లంపల్లి' వద్ద అటవీ అధికారుల బర్డ్‌వాచ్



బైనాక్యులర్ ద్వారా పక్షులను చూస్తున్న ఫారెస్టు అధికారులు

హాజీపూర్, మే 16 : మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధి ఎల్లంపల్లి ప్రాజెక్టు వద్ద శుక్రవారం లక్షెట్టిపేట ఫారెస్టు రేంజ్ అధికారి అత్తె సుభాష్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం బర్డ్‌వాచ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఫ్‌ఆర్వో మాట్లాడుతూ ప్రాజెక్టు పరిసర ప్రాంతంలోని చెట్లపై 23 రకాల పక్షులు నివసిస్తున్నట్లు గుర్తించామన్నారు. పక్షులను వీక్షించిన వారిలో డిప్యూటీ ఆర్వో హఫీజుద్దీన్, ఫారెస్టు సెక్షన్ అధికారి అల్తాఫ్ హుస్సేన్, బీట్ ఆఫీసర్స్ రాజేందర్, సంతోష్ తదితరులున్నారు.

## పశువులను తరలిస్తే చర్యలు



వాహనాలు తనిఖీ చేస్తున్న ఏసీపీ ప్రకాశ్, సీఐ నరేందర్

దండేపల్లి మే 16 : బక్రీద్ పండుగ సందర్భంగా ధ్రువీకరణ, అనుమతులు లేకుండా పశువులను రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మంచిర్యాల ఏసీపీ ఆర్ ప్రకాశ్ హెచ్చరించారు. మండలంలోని గూడెం చెక్ పోస్టును శుక్రవారం లక్షెట్టిపేట సీఐ అల్లం నరేందర్‌తో కలిసి పరిశీలించారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనుమతులు లేకుండా పశువులు తరలిస్తే కేసులు తప్పవని హెచ్చరించారు.

## 'సర్వే తరువాత మాలీలకు ఎస్టీ హోదా'

కాగజ్‌నగర్, మే 16 : ఎస్టీ హోదా బిల్లు సర్వే రిపోర్టు తరువాత మాలీలకు ఆ హోదా కల్పించనున్నట్లు ఎమ్మెల్యే హరీశ్ బాబు తెలిపారు. అఖిల భారతీయ మాలీ మహా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సుకుమార్ పెట్కులే ఆధ్వర్యంలో సంఘం సభ్యులు ఎమ్మెల్యేను కలిసి జ్యోతి బాపూలే, సావిత్రి బాయి పూలే చిత్ర పటాలను అందించారు. మాలీలను ఎస్టీ జాబితాలో చేర్చేలా కృషి చేయాలని, అభివృద్ధిలో వెనుకబడ్డ మాలీలకు న్యాయం చేయాలని కోరారు. వారి వెంట సంఘం సభ్యులు శంకర్, మెంగాజీ, మారుతి, సుధాకర్, సోమేశ్వర్ తదితరులున్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

మంచిర్యాలటౌన్, మే 16 : మంచిర్యాల పట్టణంలోని ఏసీసీలో గల 33/11 కేవీ సబ్‌స్టేషన్ పరిధి 11కేవీ ఫీడర్‌లో మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం 8 నుంచి 10 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని టౌన్ 2 ఏఈ శ్రావణ్ కుమార్ తెలిపారు. సబ్‌స్టేషన్ పరిధి లక్ష్మీనగర్, వికాస్‌నగర్, మారుతీ నగర్, గ్రీన్‌సిటీ, శ్రీనివాస గార్డెన్ ఏరియా, అండాలమ్మ కాలనీ, గొల్లవాడ, సావిత్రినగర్, ఒడ్డెర కాలనీ ప్రాంతాల్లో విద్యుత్ ఉండదని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

కోటపల్లి, మే 16 : కిష్టంపేట నుంచి చెన్నూర్ వెళ్తున్న 33 కేవీ మరమ్మతుల దృష్ట్యా కోటపల్లి, ఆలుగామ, దేవులవాడ సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ వెంకటేశ్వర్లు తెలిపారు. ఉదయం 9 నుంచి 11 వరకు విద్యుత్ ఉండదని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

కాసిపేట, మే 16 : కాసిపేట మండలంలోని 33 కేవీ కొండాపూర్ ఫీడర్‌లో మరమ్మతుల కారణంగా శనివారం విద్యుత్ సరఫరా నిలిపివేయనునట్లు ఏఈ స్వర్ణలత తెలిపారు తెలిపారు. ఉదయం 9:30 నుంచి 11 గంటల వరకు మండలంలోని అన్ని గ్రామాలకు విద్యుత్ ఉండదని వినియోగదారులు సహకరించాలని కోరారు.

రామకృష్ణాపూర్, మే 16 : క్యాతనపల్లి మున్సిపాలిటీలోని రామకృష్ణాపూర్ సబ్ స్టేషన్ పరిధిలో కొత్త విద్యుత్ లైన్ పనులు జరుగుతున్న కారణంగా శనివారం ఉదయం 8 నుంచి 11 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని ఏఈ ప్రభాకర్ తెలిపారు. రామకృష్ణాపూర్ పరిధిలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాలలోని విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

రెబ్బెన, మే 16 : రెబ్బెన మండలంలోని జక్కులపల్లి, కిష్టాపూర్, రంగాపూర్, నారాయణపూర్, కొమురవెల్లి గ్రామాల్లో ఉదయం 7 నుంచి మధ్యాహ్నం ఒంటి గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని ఏఈ ఇమ్రాన్ తెలిపారు. మరమ్మతుల కారణంగా విద్యుత్ ఉండదని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

## సమ్మర్ శిబిరంతో వినోదం, విజ్ఞానం

మందమర్రిరూరల్, మే 16 : సమ్మర్ శిబిరాలతో పిల్లలకు వినోదంతో పాటు, విజ్ఞానం అందుతుందని ఎంపీడీవో రాజేశ్వర్ అన్నారు. అందుగులపేట ప్రాథమిక పాఠశాలలో జరుగుతున్న సమ్మర్ శిబిరాన్ని శుక్రవారం ఆయన పరిశీలించారు. విద్యార్థులు నేర్చుకున్న అంశాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**ముగిసిన సమ్మర్ శిబిరాలు..**

కోటపల్లి, మే 16 : కోటపల్లి మోడల్ స్కూల్‌లో ఏర్పాటు చేసిన సమ్మర్ శిబిరం శుక్రవారంతో ముగిసింది. విద్యార్థులు వేసవి సెలవులను సద్వినియోగం చేసుకునేందుకు ఈ కార్యక్రమం ఏర్పాటు చేయగా, విజయవంతంగా పూర్తయింది. విద్యార్థులకు యోగా, చిత్రలేఖనం, నృత్యాలు, ఇండోర్ గేమ్స్‌పై ప్రత్యేక శిక్షణ ఇచ్చి, సర్టిఫికెట్లు అందచేశారు. ఏఈవో వెంకటేశ్వర్లు, ప్రిన్సిపాల్ రాజశేఖర్ పాల్గొన్నారు.

వేమనపల్లి, మే 16 : వేమనపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న యంగ్ ఇండియా సమ్మర్ శిబిరం ముగిసింది. ముగింపు కార్యక్రమానికి ఎంఈవో శ్రీధర్ రెడ్డి హాజరై, మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అశోక్, తిరుపతి, వలంటీర్లు, కమలాకర్, అశోక్, వినోద్‌కుమార్, లావణ్య పాల్గొన్నారు.

## భూ సారాన్ని కాపాడాలి



మాట్లాడుతున్న కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త శివకృష్ణ

హాజీపూర్, మే 16 : భూ సారాన్ని కాపాడాల్సిన బాధ్యత రైతులపై ఉందని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం బెల్లంపల్లి కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త శివకృష్ణ అన్నారు. మండలంలోని ర్యాలీ గ్రామంలో బుధవారం ఏర్పాటు చేసిన 'రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు' అనే కార్యక్రమానికి హాజరై, రైతులకు అవగాహన కల్పించారు. రైతులు భూ సారాన్ని కాపాడేందుకు రసాయనిక ఎరువుల వాడకాన్ని తగ్గించి, సేంద్రీయ వ్యవసాయం వైపు మొగ్గు చూపాలని సూచించారు. అందులో భాగంగా వ్యవసాయంలో తక్కువ యూరియా వాడడం, సాగు ఖర్చులు తగ్గించడం, అవసరం మేరకు రసాయన ఎరువులు వినియోగించడంతో పాటు, భూ సారాన్ని కాపాడవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి కల్పన, జిల్లా వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు అనిత, విత్తన ధ్రువీకరణ అధికారి సురేశ్ కుమార్, బెల్లంపల్లి కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు తిరుపతి, పంట ఉత్పాదక శాస్త్రవేత్త స్రవంతి, హాజీపూర్ మండల వ్యవసాయ శాఖ అధికారి కృష్ణ, ఉద్యానవన శాఖ అధికారి సహజ, ప్రసన్న, వ్యవసాయ విస్తరణ అధికారి ఉదయ్‌కుమార్, మ్యాట్రిక్స్ కంపెనీ సీఈవో శ్రీకాంత్‌తో పాటు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## విజేతలకు అభినందనలు

శ్రీరాంపూర్, మే 16 : కొత్తగూడెంలో నిర్వహించిన సింగరేణిస్థాయి అధికారుల క్రికెట్ పోటీల్లో గెలుపొందిన బెల్లంపల్లి రీజియన్ క్రీడాకారులను శ్రీరాంపూర్ జనరల్ మేనేజర్ కార్యాలయంలో శుక్రవారం జీఎం ఎం శ్రీనివాస్ అభినందించారు. రీజియన్ అధికారులు క్రికెట్ పోటీల్లో ప్రతిభ చూపి, మొదటి స్థానంలో నిలువడంపై హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం బీభత్స, రీజియన్ క్రికెట్ క్యాప్టెన్ లోక్‌నాథ్‌రెడ్డి, టీం సభ్యులు రాజేందర్, కిరణ్‌కుమార్, దావూద్, శశాంక్, సుధీర్, మధుసూదన్ పాల్గొన్నారు.



విజేతలైన అధికారులను అభినందిస్తున్న జీఎం శ్రీనివాస్